# The Case of Mikhail Tukhachevsky: How Trotsky Destroyed the Leadership of the Red Army (1937)

# మిఖాయిల్ తుఖాచావస్కీ కేసు: ఎర్ర సైన్యం నాయకత్వాన్ని ట్రాట్స్కీ ఎలా ధ్వంసం చేసాడు (1937)

## మిఖాయిల్ తుఖాచావస్కీ (1893-1937)

మిఖాయిల్ తుఖాచావస్కీ (1893, ఫిబ్రవరి 16న రష్యన్ సామ్రాజ్య అలెగ్జాన్డ్రో , స్మోలేన్స్క ప్రావిన్సులో పుట్టాడు – 1937 జూన్ 12న మాస్కో, RSFSR, USSRలో చనిపోయాడు) ఒక ప్రముఖ సైనిక నాయకుడు, అంతర్యుద్ధ కాలంలో ఎర్ర సేన నాయకుడు, సైనిక సిద్ధాంత కర్త, మరియూ 1935లో సోవియట్ యూనియన్ మార్షల్ గా నియమించారు. అతనిపై దేశద్రోహ అభియోగాలు మోపారు, 1937లో సోవియట్ (సైనిక) న్యాయస్థానం విచారించి అపరాధిగా కనుగొన్నది. అతనికి ఫైరింగ్ స్క్వాడ్ ద్వారా మరణశిక్ష విధించారు, 1937, జూన్ 12న మరణశిక్ష అమలు జరిపారు. (అదే నేరానికి శిక్ష పడిన మరి ఏడుగురు ఇతరులతో పాటు). ఈ విచారణను సోవియట్ పత్రికలూ అన్నిటిలోనూ ప్రచురించారు, కానీ ఆరోపణల స్వభావం రీత్యా (జర్మనీ తరఫున గూఢచర్యం ఆరోపణ కూడా చేర్చిన), సైనిక న్యాయస్థానం రహస్య విచారణ జరిపింది.

పశ్చిమ దేశాల సాధారణ మరియూ సరళమైన (సోవియట్ వ్యతిరేక) కథనాలలో, USSRలో జరిగిన ప్రతి దానికీ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ 'ఎన్నికైన' ప్రధాన కార్యదర్శి అయిన స్టాలిన్ ను వ్యక్తిగతంగా నేరుగా నిందించడం ఆనవాయితీ. వాస్తవానికి పాశ్చాత్య కథనాలలో సూచించిన దానికి భిన్నంగా చాలా తక్కువ ప్రత్యక్ష అధికారాన్ని స్టాలిన్ కలిగి ఉన్నాడు, కానీ అతనూ, అతని కార్యాలయమూ మరెక్కడో చేసిన నిర్ణయాలూ, విధానాలూ (మరియూ తరచుగా విస్తృతమైన ఓటు ద్వారా) మార్క్సిస్టు దృష్టికోణంలో సరైనవే అనే భరోసా యివ్వడానికి, సైద్ధాంతిక వడపోతగా పనిచేశాయి. ఆయన నిర్వహించిన ఎన్నికైన కార్యాలయం యొక్క ఉద్దేశం ఇదే, USSRను అభివృద్ధి చెయ్యడానికి మరియూ సోవియట్ ప్రజలను ఇంకా ఎక్కువస్థాయిలో శక్తివంతం చెయ్యడానికి రూపొందించిన మార్క్సిజం లెనినిజంలను వ్యాఖ్యానం, ఆచరణలు చెయ్యడంలో అతని తడబాటులేని నిబద్ధత కారణంగా ఆయన ఎంపికయ్యాడు! మొత్తం కాకపోయినా చాలావరకు, తప్పుడు చారిత్రక కథనాలను సృష్టించి, ఆ సమయంలో ఏమి జరిగిందో ఎవరికీ తెలియని గత చరిత్రలోకి ఆ కథనాలను చొప్పించి, అమెరికా సంయుక్తరాష్ట్రాలు 1945 తరువాత ప్రచ్ఛన్న యుద్ధకాలంలో తప్పుడు సమాచారం ప్రచారంలో పెట్టిన నాటికన్నా 'స్టాలిన్ వ్యతిరేక' మూర్ఛ రోగం (ఉన్మాదం) ముందుది కాదు!

1933లో హిట్లర్ అధికారం లోకి వచ్చాడు మరియు ఇటలీ ఫాసిజానికీ, సామ్రాజ్యవాద జపాన్ యొక్క ఆధ్యాత్మిక ఫాసిజానికీ ఆకస్మికంగా సైద్ధాంతిక వెన్నుదన్ను ఇచ్చాడు. (1929లో దేశద్రోహానికి గాను USSR నుండి బహిష్కృతుడైన) లియోన్ ట్రాట్స్కీ, మరియూ బూర్జువాల పెట్టుబడిదారీ విధానం, రోమన్ కేథలిజం , అంతర్జాతీయ ఫాసిజంల సహకారం మీద ఆధారపడి 4వ (ఇంటర్ నేషనల్) అంతర్జాతీయ సంస్థను స్థాపించడానికి ప్రయత్నిస్తున్న లియోన్ ట్రాట్స్కీ అనుచరులు సహాయమందించి ప్రోత్సహించిన ప్రత్యక్ష భౌగోళిక సైనిక ముప్పును కూడా USSR కు హిట్లర్ కలిగించాడు. జనరల్ ఫ్రాంకో ప్రాతినిధ్యం వహిస్తున్న (నిజమైన కేథలిక్కులు అందరూ ఫ్రాంకో సైన్యంలో చేరమని కేథలిక్ చర్చి పిలుపునిచ్చింది)హిట్లరైట్ మరియు ఇటాలియన్ ఫాసిజానికి వ్యతిరేకంగా 1936 నుండి1939 వరకు స్పెయిన్ లో కమ్యూనిస్టు ప్రపంచానికి USSR నాయకత్వం వహించింది. యే పాశ్చాత్య ప్రజాస్వామ్య ప్రభుత్వంకూడా అంగీకరించని, మద్దతు ఇవ్వని ప్రయత్నంలో ఫ్రాంకోను ఎదుర్కోవడానికి

'అంతర్జాతీయ బ్రిగేడ్లను' ఏర్పాటు చెయ్యడానికి  పాశ్చాత్య దేశాల నుండి వేలాదిగా శ్రామిక స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ప్రజాస్వామిక వామపక్షం, కమ్యూనిస్టుల, సోషలిస్టుల, అరాచక వాదుల, ట్రాట్స్కైట్ శక్తుల (బ్రిటన్ కు చెందిన జార్జి ఆర్వెల్ వారిలో ఉన్నాడు) మధ్య ఐక్యసంఘటన ఉన్నప్పటికీ సోవియట్ పక్షం వహించిన వామపక్ష కూటమిని అణగదొక్కాలని మరియూ ఫ్రాంకో దళాలు విజయం సాధించాలని కోరింది, ఆఖరికి సరిగ్గా ఇదే జరిగింది.  తుఖాచవస్కీ ఉదంతానికి ఉన్న చారిత్రిక నేపద్యం ఇది, ఈ ఘటనలను అంచనా వేసేటప్పుడు దీనిని పరిగణనలోకి తీసుకోవాలి.

'సోవియట్ వ్యతిరేక సైనిక సంస్థ' (మిలటరీ ఆర్గనైజేషన్) అని సూచించిన కేసులో మార్షల్ తుఖాచవస్కీ ఒక ప్రతివాది. సాధారణ పాశ్చాత్య కథనాలు అతను అలా చెయ్యాలని భావించినందున, పిచ్చి స్టాలిన్ మార్షల్ తుఖాచవస్కీ వద్దకు నడిచివెళ్ళి అతన్ని కాల్చి చంపాడనే (తప్పుడు) అభిప్రాయాన్ని కలిగిస్తాయి! చారిత్రిక వాస్తవికత చాలా భిన్నమైనది. ఆధునిక (పెట్టుబడిదారీ) రష్యాలో చాలా మంది రష్యన్ రచయితలూ USSR ను గురించి అనుభవ లేమి కారణంగా (లేదా USSRను ఇష్టపడనందున  పాశ్చాత్య (అమెరికా సంయుక్త రాష్ట్రాల) తప్పుడు సమాచారాన్నే రష్యన్ భాషలోకి అనువదించడానికి, ఈ కల్పిత కథనాలను సాంప్రదాయ రష్యన్ చరిత్రలో చొప్పించడానికి, ఆ విధంగా తప్పుడు కథనాలను  సృష్టించడానికి ఎక్కువగా  సిద్ధపడుతున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల తప్పుడు సమాచారంతో తనకు తాను అనుబంధం ఏర్పరచుకున్న ద్రోహి, (ట్రాట్స్కైట్) ట్రాట్స్కీ వాద కృశ్చేవ్ చర్చించడమే  కాకుండా మార్షల్ తుఖాచవస్కీ 1957లో పునరావాసం కల్పించడమే కాకుండా (1956లో తన రహస్య ప్రసంగంలో స్టాలిన్ ను రాక్షసునిగా చిత్రించిన ఒక సంవత్సరం తరువాత) మార్షల్ తుఖాచవస్కీ నాజీ జర్మనీ యొక్క గూఢచార విభాగంతో ప్రత్యక్షంగా సహకరించిన దానికి సాక్ష్యంగా ఉన్న సమాచారాన్నంతటినీ నాశనం చెయ్యమని (అంటే కాల్చి వెయ్యమని) ఆదేశించాడు.

మార్షల్ తుఖాచవస్కీ సైనిక మేధావి అని చెప్పేవారు. ఇది సాధారణ వరవడి కాని సమయంలో టాంకులు, ఫిరంగులు మరియు విమానాలను పెద్ద ఎత్తున వినియోగించడాన్ని గురించి ముందుగా అంచనావేశాడు. కాదు దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న రైతాంగ నేపద్యం నుండి అతను వచ్చాడు, మొదటి ప్రపంచ యుద్ధంలో జారిస్టు సైన్యంలో తక్కువ స్థాయి అధికారిగా పోరాడాడు(1914-1917). 1915, ఫిబ్రవరిలో జర్మనులు అతన్ని బందీగా పట్టుకున్నారు,మరియూ తప్పించుకోవడానికి ముందు (అతను చార్లెస్ డిగోల్ ను కలుసుకున్న)యుద్ధ ఖైదీల శిబిరంలో ఒక సంవత్సరం గడిపాడు, ఫ్రాన్సు, ఇంగ్లండు, నార్వే మరియూ స్వీడన్ల ద్వారా ప్రయాణం చేసి చివరకు 1917 లో అతను తక్షణమే జారు సైన్యంలో తిరిగి చేరి రష్యాకు చేరుకున్నాడు.రేమి రుహర్ అనే ఫ్రెంచి అధికారి తుఖాచావస్కీని గురించి ఈ విధంగా వివరించాడు: "అతను క్రూరంగా ఉన్నాడనికాడు, అతనికి జాలి లేదు." 1918, మార్చిలో అతను స్వచ్ఛందంగా ఎర్ర సేనలో చేరాడు. కేంద్ర కార్యనిర్వాహక కమిటీ యొక్క సైనిక విభాగంలో అతను పనిచేశాడు. 1918 ప్రారంభంలో రష్యా కమ్యూనిస్టు పార్టీ (బోల్షివిక్కు)లో చేరాడు మరియూ త్వరలోనే మాస్కో రక్షణ జిల్లా సైనిక కమిస్సార్ గా అతనిని నియమించారు.

విప్లవ రష్యాపై పాశ్చాత్య దురాక్రమణ దండయాత్ర సమయంలో (అంటే అంతర్యుద్ధ సమయం 1918-1922లలో), తన మనుషులను మొహరించమని ఆదేశించిన చోట విజయాలను సాధించడం లేదా ఓటములను నివారించడం ద్వారా తుఖాచవస్కీ సమర్ధుడైన యుద్ధ నాయకుడని నిరూపించుకున్నాడు. సాధారణ ఎర్రసైన్యం  వ్యూహాలనుండి పక్కకు తప్పుకున్న ఒక సంఘటన 1921లో జరిగింది. (పాశ్చాత్య మద్దతు గల శక్తులు రష్యా అంతటా వాస్తవంగా ఓడిపోయినప్పుడు.)

1921, జూన్ 12న తుఖాచవస్కీ నుండి వచ్చిన ఆదేశం క్రమసంఖ్య 0116:

నేను ఆదేశిస్తున్నాను:

నేరస్తులు దాక్కున్న అడవులను విషవాయువును ఉపయోగించి ఖాళీ చెయ్యండి, ఊపిరి ఆడకుండా చేసే వాయువుల మేఘం అడవింతటా విస్తరించి, దానిలో దాక్కున్న దేనినైనా నాశనం చేసేటట్లు ఖచ్చితంగా లెక్క వేయండి.

అవసరమైన విష వాయు (సిలిండర్లు) గోళాలు మరియూ నిపుణుల సంఖ్యను ఫిరంగి దళ (ఇన్స్పెక్టర్) పర్యవేక్షకుడు తక్షణమే క్షేత్రానికి నివేదించాలి.

సైనిక విభాగాల ప్రధాన అధికారులు ఈ ఉత్తర్వును నిరంతరం, శక్తివంతంగా అమలు చెయ్యాలి.

తీసుకున్న చర్యలను తెలియజేయాలి.

కమాండర్ తుఖాచవస్కీ

'కాకురిన్' సాధారణ సిబ్బంది యొక్క ప్రధాన సిబ్బంది అధికారి.

USSR సైన్యంలో ఉన్నతస్థాయికి ఎదిగినప్పటికీ, మరియూ పోరాటంలో అతను విజయాలు సాధించినప్పటికీ, సాధారణంగా క్రూరంగా ఉండే అతని సోషలిస్టేతర వైఖరులను ఒకరిద్దరు గుర్తించారు. పై దాడిలో లక్ష్యంగా ఉన్న వ్యక్తులు చదువురాని రష్యన్ రైతులనీ, పాశ్చాత్యులు తెల్ల సైన్యం తరఫున పోరాడడానికి వారిని తప్పుత్రోవపట్టించారనీ చెబుతారు. వీరు సాధారణంగా ఎర్రసేన పక్షానికి మిత్రులుగా వచ్చే తరహా వారు, ఒకమారు సరిగ్గా పరిస్థితులను వివరించిన తరువాత మారే వారు.(స్టాలిన్ ఇతన్ని ఇష్టపడలేదు, ఖచ్చితంగా పదోన్నతి కల్గించలేదు) తుఖాచవస్కీ తీసుకున్న విషమ నిర్ణయాలకు పైది ఒక ఉదాహరణ. తుఖాచవస్కీ ఉన్నత స్థాయికి ఎదిగినప్పటికీ, రాబోయే ఏ యుద్ధంలోనైనా ఎర్రసేన స్వభావం మరియూ రూపాలపై ఇతర సోవియట్ ఉన్నత స్థాయి అధికారులతో వ్యక్తిగత ఘర్షణ పడుతున్నాడు. అతని ఆలోచనలను(యుద్ధ విమానాలకు జెట్ ఇంజన్లు వగైరా) వినూత్నంగా పరిగణిస్తున్నప్పటికీ, అతని వైఖరులూ, విధానాలూ సోవియట్ల కన్నా జర్మనులకు ప్రతిబింబంగా కనపడుతున్నాయి. చివరకు (1937 ప్రారంభంలో) లోతైన దర్యాప్తు తరువాత నాజీ జర్మనీ గూఢచార విభాగంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న సోవియట్ ఉన్నతాధికారుల ట్రాట్స్కీయిస్టు ముఠాలో మార్షల్ తుఖాచవస్కీ భాగమని సోవియట్ సైన్యం, గూఢచారవిభాగం, పోలీసులు, ప్రకటించారు. ఒక సంవత్సరం తరువాత 1938లో అంతర్జాతీయ ఫాసిస్టులతో సహకరించమని తన అనుయాయులకూ, USSRపై జరిగే ఏ దాడికైనా సంసిద్ధమవడంలో భాగంగా సోవియట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యాధృచ్ఛిక హింసాత్మక చర్యలకు పాల్పడమని సోవియట్ పౌరులకూ ట్రాట్స్కీ పిలుపు ఇచ్చాడు. అతని నేరానికి సంబంధించిన పత్రాలను (నాజీ జర్మనీ గూఢచార విభాగ వేగులతో అతను జరిపిన టెలిఫోను సంభాషణల వ్రాతప్రతులతో సహా) సాక్ష్యంగా చూపినప్పుడు మార్షల్ మిఖాయిల్ తుఖాచవస్కీ నేరాన్ని ఒప్పుకున్నట్లు చెబుతారు. 1938లో USSRపై దాడి జరుగుతుందని ట్రాట్స్కీకి తెలిసినట్లుగానే, (అతను అరెస్టు అయిన రోజు) 1937, మే 22న అటువంటి ప్రణాళికాబద్ధమైన సంఘటన జరుగుతుందని మార్షల్ మిఖాయిల్ తుఖాచవస్కీకి తెలిసినట్లు కనపడుతున్నది.

ప్రాథమిక దర్యాప్తులో, ప్రభుత్వాన్ని బలవంతంగా పడగొట్టడం, USSRలో సైనిక నియంతృత్వాన్ని స్థాపించడం ధ్యేయంగా గల ఎర్రసేనలో సైనిక కుట్ర తయారీ నేరానికి పాల్పడినట్లు తుఖాచవస్కీ అంగీకరించాడు. విజయం సాధించడానికి నాజీ జర్మనీ మరియూ బహుశా జపాన్ కూడా భవిష్యత్తులో జరిపే ఏ దాడిలో నైనా ఎర్రసేన ఓటమికి ప్రణాళిక సిద్ధం చెయ్యడం జరిగింది. 1937, మే 26 మరియు జూన్ 1న తుఖాచవస్కీ ఇచ్చిన సాక్ష్యం. తానూ, తనలాగే పాల్గొన్నవారుకూడా నాజీ జర్మనీ గూఢచార విభాగ కుట్రలో పాల్గొన్నామనీ, సరిహద్దు ప్రాంతాలలో ఎర్రసేనను మోహరించిన ప్రాంతాలు మరియు మోహరించిన ఎర్రసేన యూనిట్ల సంఖ్యా వివరాలను పొందుపరిచిన ప్రభుత్వ రహస్యసమాచారాన్ని అతనూ(మరియూ వారూ) నాజీ జర్మనులకు ఇచ్చామనీ కూడా తుఖాచవస్కీ అంగీకరించాడు. RSFSR యొక్క క్రిమినల్ కోడ్ లోని శిక్షాస్మృతి లోని సెక్షనులు 58-1 'b' 58-3 58-4 58-6 మరియూ 59-9 లను స్పష్టంగా ఉల్లఘించిన గూఢచర్యం, దేశద్రోహం, హింసాత్మక(టెర్రరిస్టు)

చర్యలకు సిద్ధపడడం వంటి నేరాలకు పాల్పడ్డారని అతనపైన (మరియూ వారి పైన) నేరం మోపారు. (USSR సుప్రీం కోర్టు యొక్క ప్రత్యేక న్యాయస్థానం) న్యాయస్థానం నిర్ణయం ప్రకారం, ప్రతివాదులు మరణ శిక్షకు అర్హమైన నేరాలకు పాల్పడినట్లు తేలింది. ప్రారంభ దర్యాప్తులో,అరెస్టులలో, విచారణలలో మరియూ న్యాయ ప్రక్రియలో జోసెఫ్ స్టాలిన్ ఎటువంటి భాగస్వామ్యం వహించలేదు. కోర్టు విధి విధానాలు పూర్తయిన తరువాత అంతా సరిగ్గా జరిగిందో లేదో చూడడానికి మరియూ తనిఖీ చెయ్యడానికి అతనికి (స్టాలిన్ కి) నివేదిక ఇచ్చారు. నేరాల తీవ్రత మరణ శిక్షకు అర్హమైనదని అతనప్పుడు ధృవీకరించాడు. సాక్ష్యాధారాలన్నీ అందుకు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు పాశ్చాత్య (మరియు కొన్ని రష్యన్) కథనాలు స్టాలిన్ ను మానసిక రోగిగానూ తుఖాచవస్కీని (హీరో) కథానాయకునిగానూ చిత్రిస్తున్నాయి.

నా అభిప్రాయంలో ట్రాట్స్కీ సమర్ధకులైన చాలామంది ఉన్నత స్థాయి సోవియట్ అధికారులలో మార్షల్ మిఖాయిల్ తుఖాచవస్కీ ఒకడు. మార్క్సిజం లెనినిజాన్ని వక్రీకరించిన, మతాన్ని సమర్ధించిన, దోపిడీ పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచిన, నిజమైన మార్క్సిజం-లెనినిజం భావజాలానికి వ్యతిరేకంగా పాశ్చాత్య దేశాలలో ఉపయోగపడే ఒక బలమైన భావజాల వ్యవస్థను ట్రాట్స్కీ స్వయంగా సృష్టించాడు. ట్రాట్స్కీ సమర్ధకులు USSRలో అధికారాన్ని చేజిక్కించుకోవడం ద్వారా ట్రాట్స్కీ విజయవంతంగా రష్యా తిరిగి వచ్చేవాడు, తక్షణమే సోవియట్ సోషలిస్టు వ్యవస్థను రద్దుచేసిన తరువాత నాజీ జర్మనీతో శాశ్విత శాంతి మరియు సైనిక కూటమి ఒప్పందాన్ని చేసుకునేవాడు.

రష్యన్ భాషా మూలాలు :

https://ru.wikipedia.org/wiki/Тухачевский,_Михаил_Николаевич
https://www.proza.ru/2012/09/11/1074
http://smartwebsite.ru/publ/znamenitye_kazni/kazn_tukhachevskogo_jakira_uborevicha/34-1-0-3391

*****

# The Case of Mikhail Tukhachevsky: How Trotsky Destroyed the Leadership of the Red Army (1937)

## Mikhail Tukhachevsky (1893-1937)

Mikhail 'Nikolayevich Tukhachevsky' (born February 16th, 1893, Aleksandrovskoe, Smolensk Province, Russian Empire – died June 12th, 1937, Moscow, RSFSR, USSR) – was a prominent Soviet military leader, military leader of the Red Army during the Civil War, military theorist, and was made Marshal of the Soviet Union in 1935. He was charged with 'Treason', tried and found 'Guilty' of this crime by a Soviet (Military) in 1937. He was sentenced to 'Death by Firing Squad' – and was executed on June 12th, 1937 (alongside seven others charged with the same crime). This trial was reported throughout the Soviet Press, but due to the nature of the allegations (which included 'spying' for Nazi Germany), the Military Court was held in closed session.

In the general and simplistic (anti-Soviet) narratives of the West, everything that happened in the USSR is directly blamed upon the personage of Joseph Stalin – who was the 'elected' General Secretary of the Communist Party of the Soviet Union. In reality Stalin had very little direct power as Western narratives suggest, but he and his office acted as an ideological filter ensuring that decisions and policies decided elsewhere (and often through widespread voting) were 'correct' from a Marxist-Leninist perspective. This was the purpose of the elected office he held, and he was chosen due to his unshakeable commitment to his correct interpretation and application of Marxist-Leninism, designed to develop the USSR and empower the Soviet people to an even greater degree! Much, if not all, of the 'anti-Stalin' hysteria that informs the West dates back no further than post-1945 with the development of US Cold War Disinformation, which generated false historical narratives, and projected those narratives backwards into a history that no one knew had happened at the time!

Hitler rose to power in 1933 and suddenly gave a solid ideological backbone to the fascism of Italy, and the spiritual fascism of Imperial Japan. Hitler also posed a direct geographical-military threat to the USSR which was being aided and abetted by Leon Trotsky (exiled from the USSR for 'Treason' in 1929), and his followers who were trying to build a '4th International' premised upon collaboration with bourgeois capitalism, Roman Catholicism and International Fascism. From 1936-1939 the USSR led the Communist World in the battle against Hitlerite and Italian fascism in Spain, represented by General Franco (the Catholic Church called upon all true Catholics to join Franco's Army). Thousands of working class men and women from the West volunteered to form 'International Brigades' to oppose Franco, an effort not accepted or supported by any Western democratic power. All though there was a 'United Front' between the democratic left, Communists, Socialists and

Anarchists, Trotskyite elements (Britain's George Orwell being amongst them), sought to undermine the Soviet aligned left alliance, and allow the Franco forces to prevail – which is, of course – exactly what happened in the end. This is the historical background to the Tukhachevsky affair and it needs to be considered when assessing these events.

Marshal Mikhail Tukhachevsky was a Defendant in the case referred to as the 'Anti-Soviet Trotskyist Military Organization'. Typical Western narratives give the (false) impression that an insane Joseph Stalin walked up to Marshal Mikhail Tukhachevsky and 'shot him' just because he felt like doing it! The historical reality is far different, and it must be remembered that in modern (capitalist) Russia, many Russian authors with no experience (or liking) for the USSR are only too willing to translate Western (US) Disinformation into the Russian language, and integrate this fabricated body into legitimate Soviet history – thus creating a false narrative. Matters are not helped by the fact that the Trotskyite Nikita Khrushchev – the traitor who aligned himself with the US Disinformation discussed – not only 'rehabilitated' Marshal Mikhail Tukhachevsky in 1957 (a year after demonising Joseph Stalin in his 1956 'Secret Speech') but also called for the documented material directly involving Marshal Mikhail Tukhachevsky's collaboration with Nazi German Intelligence to be 'destroyed' (i.e. 'burned').

Marshal Mikhail Tukhachevsky was said to be something of a military genius. He foresaw the mass use of tanks, artillery and aeroplanes at a time when this was not a common paradigm. He was from an impoverished peasant background and was fighting as a low-ranking officer in the Czarist Army of WWI (1914-1917). He was captured by the Germans in February, 1915 and spent around a year in a POW camp (where he met Charles de Gaulle) before escaping. Travelling through France, England, Norway and Sweden, he finally returned to Russia in October, 1917 – where he was immediately returned to duty in the Czarist Army. A French officer named Remi Ruhr, described Tukhachevsky in the following manner, 'It's not that he was cruel – he just didn't have pity.' He voluntarily joined the Red Army in March 1918, and worked in the Military Department of the Central Executive Committee. He joined the Communist Party of Russia (Bolshevik) in the early spring of 1918, and was soon appointed Military Commissar of the Moscow Defense District.

During the Western invasion of Revolutionary Russia (i.e. the 'Russian Civil War 1917-1922), Tukhachevsky proved an effective war leader, securing victories or preventing defeats wherever he was ordered to deploy his men. However, there is one incident that departed from usual Red Army tactics which occurred in 1921 (when the Western-backed forces were virtually defeated all over Russia).

From the Order of Tukhachevsky No. 0116 issued June 12th, 1921:

I order:

Forests, where gangsters hide, to clear with poisonous gases, precisely calculate that a cloud of suffocating gases spread throughout the forest, destroying everything that is hidden in it.

The inspector of artillery immediately submit to the field the required number of cylinders with poisonous gases and the necessary specialists.

The chief of the military units will persistently and energetically execute this order.

On the measures taken to convey.

Commander Tukhachevsky,

Chief of Staff of the General Staff Kakurin.

Despite his rising high rank in the USSR military, and despite his success in combat, one or two people had noticed his 'non-Socialist' attitudes which were generally brutal. The people targeted in the above attack are said to have been uneducated Russian peasants manipulated by Western forces to fight for the White Army. These are usually the type of people who come over to the Red Army as friends and converts once the situation is properly explained to them. The above is a sample of odd decisions made by Tukhachevsky (who was not liked by Stalin and certainly not promoted by him). As Tukhachevsky rose in rank, he had personality clashes with other high-ranking Soviet officers about the nature and form of the Red Army in any future war. His attitudes and approaches appeared to mirror those of the Germans rather than those of the Soviets, despite his ideas being considered innovative (including the idea of jet engines for fighter-planes, etc). Eventually (in early 1937), the Soviet military, Intelligence and Police, following an in-depth investigation, stated that Marshal Mikhail Tukhachevsky was part of a Trotskyite Clique of high-ranking Soviet officers who was in direct contact with Nazi German Intelligence. A year later, in 1938, Trotsky would openly called upon his followers to co-operate with the forces of International Fascism, and for Soviet Citizens to carryout random acts of terrorism against the Soviet State in preparation for any attack upon the USSR. Marshal Mikhail Tukhachevsky is said to have 'confessed' when presented with the documented evidence of his crime (which included transcripts of telephone conversations with Nazi German Intelligence Operatives). Just as Trotsky seemed to know that an invasion of the USSR was imminent in 1938, it would appear that Marshal Mikhail Tukhachevsky was aware of such a planned event on May 22nd, 1937 (the day of his arrest).

During the preliminary investigation, Tukhachevsky pleaded guilty to the preparation of a military conspiracy in the Red Army, the purpose of which was to forcefully overthrow the government and establish a military dictatorship in the USSR. To achieve success, it was planned to prepare the defeat of the Red Army in any future war with Nazi Germany and, possibly, Japan. Testimony of Marshal Tukhachevsky dated May 26th and June 1st 1937. Tukhachevsky also

acknowledged that he – as well as other participants – where involved in this conspiracy of Nazi German intelligence, and that he (and 'they') had given information that constitutes a State Secret to the Nazi Germans, which revealed the location and number of Red Army Unites stationed in the border areas. He (and the others) were charged with 'espionage, treason and preparation of terrorist acts' which clearly contravened Soviet Law such as Articles 58-1 'b' 58-3 58-4 58-6 and 59-9 of the Criminal Code of the RSFSR. By the decision of the court (Special Court Presence of the USSR Supreme Court), the defendants were found guilty of committing the crimes which attracted the Death Sentence. Joseph Stalin took no part in the initial investigations, no part in the arrests or interrogations, and no part in the judicial process whatsoever. When the Court proceedings were completed, he was given a report to look over and check that everything had been carried-out correctly. He then 'confirmed' that the severity of the crimes did attract the Death Sentence. Today, Western (and some Russian narratives) portray Stalin as a lunatic and Marshal Mikhail Tukhachevsky as a 'hero' despite all the evidence to the contrary.

In my opinion, Marshal Mikhail Tukhachevsky was one of many high-ranking Soviets who was a supporter of Trotsky. Trotsky himself had devised a system of ideology that so distorted Marxist Leninism that it was supportive of religion and predatory capitalism, and thought useful in the West as a bulwark against the ideology of genuine Marxist-Leninism. By supporters of Trotsky taking over the USSR, Trotsky would have returned triumphant to Russia and immediately made a permanent peace and military alliance with Nazi Germany – after abolishing the Soviet Socialist System.

Russian Language Sources:

https://ru.wikipedia.org/wiki/Тухачевский,_Михаил_Николаевич
https://www.proza.ru/2012/09/11/1074
http://smartwebsite.ru/publ/znamenitye_kazni/kazn_tukhachevskogo_jakira_uborevicha/34-1-0-3391